

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 8


# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

**- భూ భారతి చట్టంతో పరిష్కారం కానున్న రైతుల భూ సమస్యలు**

**- జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట్ మండల కేంద్రంలో గల రైతువేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి, హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పక్కగా భూసరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూహక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పటిష్ఠం చేయుటకు ప్రతి గ్రామం లో గ్రామ పరిపాలన అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోనున్నట్లు, తద్వారా భూ భారతి చట్టం అమలుతీరును పర్యవేక్షించునున్నట్లు, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ భూభారతి చట్టంపై వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్ డి వో సురేష్, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణితో సాధ్యం కానీ భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సోమవారము రోజు రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ట్రైనింగ్ కలెక్టర్ పవన్ కుమార్ ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు రెవిన్యూ అధికారులు మేధావులు చర్చలు జరిపి ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. అలాగే సాదా బైనామల పరిష్కారానికి కూడా కొత్త చట్టంలో ప్రత్యేక ప్రొవిజన్ ఉన్నాయని చెప్పారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ దరణితో సాధ్యం కానీ ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూభారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని వారు స్పష్టం చేశారు. చిన్న చిన్న భూ సమస్యలకు నేరుగా జిల్లా కలెక్టర్ వద్దకే వెళ్లాల్సి పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాహిసిల్దార్ స్థాయిలోనే చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూభారతి చారిత్రాత్మక చట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహిసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రహమతుద్దీన్ , వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, రవీందర్ ,మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ ,రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనాలకు స్పందన

## కల్వకుర్తిలో ఎర్రకుంటను

# సర్వే చేసిన అధికారులు

- హద్దు రాళ్లు గుర్తింపు
- కడీలు పాతి కంచె ఏర్పాటు చేస్తాం
- అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇస్తాం
- రెవెన్యూ, మున్సిపల్ అధికారులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఇటీవలవరుసగా "కల్వకుర్తిలో ఎర్రకుంట కబ్జా" అనే కథనాలు సూర్య దినపత్రికలో రావడంతో అధికారులు స్పందించారు. కల్వకుర్తి పట్టణంలోని సర్వే నెంబర్ 99 లో ఎర్రకుంట ను సోమవారం తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షేక్, టౌన్ ప్లానింగ్ అధికారి వికాస్, సర్వేయర్ హరీష్ రెడ్డి ఆయా శాఖల సిబ్బందితో కలిసి ఎర్రకుంటను సర్వే నిర్వహించారు, ఇటీవల అక్రమంగా తీసిన పిల్లర్ గుంతలను జెసిబి సహాయంతో పూడ్చివేశారు, ఎర్రకుంటదాదాపు ఆరున్నర ఎకరాలుగా గుర్తించినట్లు తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు, "ఎర్రకుంట"

మిగతా 2లో

## అకాల వర్షం కారణంగా

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- మామిడి తోటను, వరి ధాన్యము, కల్లాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**- వర్షం కారణంగా మామిడి తోటలు, చేతికొచ్చిన వరి పంట మొత్తం నాశనం**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరగడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్యటించి రైతుల యొక్క మామిడి తోటకు వెళ్లి తోట లో పరిశీలించడం జరిగింది. అదేవిధంగా వరి కల్లాలను వానకు తడిసిన వరి ధాన్యమును ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. అనంతరం ధరూర్ మండల కేంద్రము వరి ధాన్యము కొనుగోలు సెంటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించి ధాన్యమును పరిశీలించడం జరిగింది. అదేవిధంగా కొనుగోలు కేంద్రం దగ్గర రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం జరిగింది. గన్ని బ్యాగుల సమస్యలతో రైతులఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు అలాంటి ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ అకాల వర్షం కారణంగా గద్వాల నియోజకవర్గం లోని పలు గ్రామాలలో రైతులు వరి ధాన్యమును వర్షానికి తడి పోవడం జరిగింది. సంవత్సరం నుండి వేసిన మామిడి తోటలు కూడా మామిడి కాయలు రాలిపోవడం తో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీఎం,వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని. ఏ గ్రామాలలో రైతులు నష్టపోయిన సంబంధిత అధికారులతో పూర్తి నివేదికను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా రైతులు మామిడి తోటలు పండించడం జరుగుతుంది. సరిగ్గా మామిడి తోట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా

మిగతా 2లో





## బాధితులకు రక్షణ కవచమే భారత రాజ్యాంగం-బండి వేణు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మానవ అభివృద్ధి కోసం ప్రభుత్వ రంగ సంస్థలను, మౌలిక సదుపాయాలను గ్యారెంటీ చేస్తూ రాజ్యాంగం రచించి, నిర్మింపబడి, సామాజిక, ఆర్థిక, న్యాయం కోసం రిజర్వేషన్లు అమలు చేసి చూయించిన మహ నీయులైన మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ లను కూడా అవమానియంగా మాట్లాడుతున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిందేనని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ సోమవారం నారాయణపేట పట్టణంలోని వార్డు నెంబర్ 6 నందు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మరియు వార్డ్ కమిటీ నియమించేందుకు ఏర్పాటు చేసిన విస్తృత కార్యకర్తల సమావేశము నందు పిలుపునిచ్చారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య జనాలకు కావలసిన అవసరాలను మౌలిక సదుపాయాలను మరి గుర్తించి, అమలులోకి తెచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఆనాడు ముందు చూపుతో కూడు%డ% బట్టలేని కడు బీదలకు గూడు (ఇల్లు) కట్టించి నారాయణపేట పట్టణంలోనే మొట్టమొదటి కాలనీ రూపంలో నిర్మింపపడేలా చేసిన స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి తదుపరినంతరం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లులే తప్ప, పదేళ్లలో టిఆర్ఎస్ ఒక్క ఇల్లుకట్టించి ఇచ్చిన పాపాన పోలేదని వాపోయారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే త్వరలో మే నెలలో అది స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి మనమరాలు చేతుల మీదుగానే రావడం ఒక విశేషం అని అన్నారు. నగర అధ్యక్షుడు ఎండి సలీం నాయకత్వంలో వాడు కమిటీని అందరి సమక్షంలో సమ్మతితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కే సుధాకర్ సర్ ఆఫ్ నాగరాజు. ఏఎంసీ డైరెక్టర్ బోయ శరణప్ప, మాజీ కౌన్సిలర్ బోయ రమేష్, సూర్యకాంత్ , బోయ విజయ్ ఇతరత్రులు పాల్గొన్నారు.

## సర్వే చేసిన అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భూమిలో ఖడీలు పాతుట కొరకు మున్సిపల్ కమిషనర్ కు హద్దులు చూపించడం జరిగిందని తహసిల్దార్ ఇబ్రహీం వివరించారు, ఎర్రకుంటలో అక్రమంగా మూడు ఇండ్లు నిర్మించారని వాటికి నోటీసులు జారీ చేస్తామని తహసిల్దార్ ఇబ్రహీం వెల్లడించారు, ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేయాలని చూసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, రెవెన్యూ అధికారులు గుర్తించిన హద్దుల ప్రకారం వారం రోజుల్లో ఎర్రకుంట చుట్టూ కంచె ఏర్పాటు చేస్తామని కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు, వారి వెంట రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

చేతికొచ్చిన పంట మొత్తం నాశనం కావడం జరిగింది కావున ప్రభుత్వం మామి డి తోట రైతులను కూడా ఆదుకోవాలని వారికి అండగా నిలవాలని కోరారు. అదే విధంగా గద్వాల నియోజకవర్గం ఉరుములు మెరుపులు అకాల వర్షం కారణంగా పలు గ్రామాలలో మూగ జీవాలు, ఆవులు బర్రెలు, ఎద్దులు మేకలు గొర్రెలు కూడా మరణించడం జరిగింది. కావున ప్రభుత్వం వాటికి కూడా ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు.ఎవరు కూడా ఆందోళన చెందవద్దు ప్రభుత్వం తరపున నష్టపోయిన వారికి నష్టపరిహారం వచ్చే విధంగా ముఖ్యమం త్రి దృష్టికి వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెల్లి ప్రతి ప్రతి ఒక్క రైతును ఆదుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, శేఖర్ రెడ్డి, రాజేష్,చంద్రశేఖర్, డి.వై రామన్న, శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, గోపి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల మారణహెూమాని వ్యతిరేకిస్తూ సిపిఎం కొవ్వొత్తుల ర్యాలీ



**పాలమూరు మెజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడులను ఖండ స్తూ, దోషులను కఠినంగా శిక్షిం చాలని, ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన అమరులకు నివాళులర్పిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. మతసామరస్యాన్ని కాపాడాలని, ఉగ్రదాడులను అరికట్టాలని నినదించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్, నాయకులు చంద్రకాంత్, జి రాజ్ కుమార్, ప్రశాంత్, వరదగాలన్న, ఎర్ర వెంకటన్న, పడాల వెంకటయ్య, పడాల లక్ష్మయ్య, ఖమర్ అలీ, ఈశ్వర్, సురేష్, నరసింహులు పాల్గొన్నారు.

## రైతు భూమి భద్రతకే భూభారతి చట్టం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**అమరచింత, మేజర్ న్యూస్:** రైతుల భూమి భద్రతకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు రైతు వేదికలో మండల రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రైతులు ఎవరిపైన ఆధారపడకుండా, ఎవరి నుండి మోసపోకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని రైతులకు అవగాహన కల్పించారు. భూభారతి చట్టంపై రైతులందరూ క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రైతులకు సూచించారు. యువకులు కూడా భూభారతి చట్టం పై అవగాహన కలిగి ఉండి రైతులకు తెలియజేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం భూ చట్టాలలో కొత్తగా ఏచట్టం తీసుకు వచ్చిన రైతు లందరికీ భూచట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆదర్శ్ సురభి రైతులకు కోరారు. భూభారతి ఆర్. ఓ. ఆర్ చట్టంపై మండల స్థాయిలో రైతులకు ప్రజలకు అవగాహన కల్పించేటట్లు సంబంధిత అధికారులు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని భూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఇంతకుముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి పటిష్టమైన భూభారతి చట్టాన్ని తీసుకు రావడం జరిగిందని ఆదర్శ్ సురభి అన్నారు. భూభారతి చట్టం ప్రకారం ఏదైనా భూ రిజిస్ట్రేషన్ చేసి క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కులు హద్దులు నిర్ణయించుకొని పట్టా పాసు పుస్తకంలో భూ వివరాలతో పాటు పటం ముదిరించడం జరిగిందని తెలిపారు. రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండకుండా రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డిఓకు అప్పీల్ చేసుకునేందుకు రైతులకు అవకాశం ఉందని తెలిపారు. రైతుల భూములను నిశ్చితంగా ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రైతుకు భూమి కొన్న సంబంధాన్ని ప్రపంచంలో ఎవ్వరు విడదీయలేని బంధమని పార్టీ శ్రీహరి పేర్కొన్నారు. రైతులు తమ వ్యవసాయ పొలాలలో సాగుచేసినప్పుడు అనేక విధాలుగా నష్టాలు వచ్చినా రైతులు ఆ నష్టాలను భరించి భూతల్లిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు పటేల్ పట్వారి జమానాలు రైతులకు అన్యాయం జరుగుతుందని భావించిన అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు రైతులకు తోక బుక్కు స్థానంలో పట్టా పాస్ పుస్తకాలను రైతులకు భరోసా కల్పించిందని తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు టైటిల్ బుక్ ఇచ్చి భూమిపైన బ్యాంకు రుణాలు పొందే విధంగా చేశారని వాకిటి శ్రీహరి గుర్తు చేశారు. 2020లో ఇచ్చిన ధరణి చట్టం ద్వారా రైతులను గందరగోళానికి గురిచేసే విధంగా ధరణి పాస్ పుస్తకములో ఉన్న లొసుగులను తొలగించి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని శ్రీహరి తెలిపారు. రైతులందరూ భూభారతి చట్టం ద్వారా రైతులకు అనేక లాభాలు కలుగుతున్నావని తెలిపారు. అలాగే టీపీసీసీ అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం లు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, జిల్లా అధికారులు, మండల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన రేణుక ఎల్లమ్మ సత్యబోనం నాటకం : ఆకట్టుకున్న రేణుక ఎల్లమ్మ రాక్షసిని వధించే సన్నివేశం





లింగాల, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లింగాలలోని బొడ్రాయి దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి వారోత్సవాల్లో భాగంగా సోమవారం శక్తి పూజారి చంద్ర కంటి బైండ్ల గిరి ఆధ్వర్యంలో ప్రదర్శించిన జమదగ్ని రేణుక ఎల్లమ్మ తల్లి సత్య బోనం నాటకం అందరిని అలరించింది. భక్తులు ప్రత్యేకంగా పూజలు చేసిన అనంతరం ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా నాటకంలో పాత్రధారులు తమ పాత్రలకు జీవం పోశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆసక్తిగా జమదగ్ని రేణుక ఎల్లమ్మ ఇతివృత్తంగా సాగే సత్య బోనం నాటకం తిలకించారు. మధ్య మధ్యలో పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి జమటిక నాధులు, డప్పు చప్పుల మధ్య శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు, సాంప్రదాయ శివసత్తుల నృత్యాల మధ్య ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. రేణుక ఎల్లమ్మ రాక్షసిని వధించే సన్నివేశాన్ని ప్రదర్శిస్తూ ప్రధాన వీధుల గుండా సాగిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గడ్డి పోగుల వంశానికి చెందిన లక్ష్మయ్య , ఎల్లయ్య ,రాము ,నరసింహ, లక్ష్మన్న, అంజయ్య ,శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ వరల్డ్ నుంచి మెడల్ ప్రశంస పత్రం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పేట జిల్లా కేంద్రానికి చెందిన మానసవీన కూచిపూడి నృత్యం అదుర్స్ అని చెప్పవచ్చు కృషి పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం నేర్చుకోవాలన్న తపన ఉన్న ఆ యువతి కూచిపూడి కళాకారిణి గా రాణిస్తూ డిసెంబర్ 23 రోజు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూచిపూడి లార్జెస్ట్ డాన్స్ లెసన్ కార్యక్రమంలో కూచిపూడి నృత్యంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నుంచి ఉత్తమ మెడల్ ప్రశంసా పత్రం అందుతుంది. నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన కడేచూరి శెట్టి మల్లికార్జున్ రజిత దంపతుల మొదటి సంతానమైన కే మానసవీణ చిన్నప్పటి నుంచి చదువుతోపాటు కూచిపూడి నృత్యంలో రాణిస్తుంది. దీంతోపాటు కరాటేలో బ్లాక్ బెల్ట్ కూడా సంపాదించింది. భారతదేశ సంస్కృతి సంప్రదాయాల్లో ఒకటైన కూచిపూడిని అలవోకగా నేర్చుకుంది. ఎక్కడ పోటీలు జరిగిన పాల్గొని ప్రతిభ కనబరిచి చూపరుల మన్ననలు అందుకోవడం మానసవీణ ప్రత్యేకత. గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూచిపూడి లార్జెస్ట్ డాన్స్ లెసన్ లో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల కూచిపూడి కళాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలో ఆయా రాష్ట్రాల నుంచి 4768 మంది కూచిపూడి కళాకారులు పాల్గొనగా నారాయణపేట నుంచి కే మానసవీన పాల్గొంది. పాఠశాల విద్య, పాలిటెక్నిక్, బీటెక్ చదువుతూనే కూచిపూడి నృత్యాన్ని నేటికీ ప్రాక్టీస్ చేస్తూ వివిధ పోటీలలో పాల్గొంటుంది. ఈ సందర్భంగా కే మానసవీణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రాచీన కళలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులు తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని తెలిపింది.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సంఘటిత అసంఘటిత కార్మికులు స్కీం వర్కర్లు కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రద చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆవరణలో సిఐటియు మండల సదస్సు సుమతి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన 5% గా ఉన్న పెట్టుబడి దారుల వద్ద 70% ఆదాయం జమ కాగా 50 శాతం ప్రజల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని పూట గడవడమే కష్టంగా మారిందని అన్నారు అంగన్వాడీలను గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎం కురుమయ్య అంగన్వాడి సంఘం మండల నాయకులు విజయ చిట్టెమ్మ శకుంతల పార్వతి గౌసియా బేగం ఐకెపి వివో మండల అధ్యక్షుడు ఎల్లన్న కార్యదర్శి కే బాలరాజు మన్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మే 1న వికలాంగుల నియోజకవర్గం స్థాయి సమావేశం



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** మే1వ తేది గురువారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ స్థాయి వికలాంగుల సమావేశం ఉంటుందని ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు సోమవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వికలాంగుల భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మే 1వ తేదీ న గురువారం రోజు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ స్థాయి వికలాంగుల సమావేశం నిర్వహిస్తున్నామని వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మరియు పెన్షన్ పెంపు డబల్ బెడ్ రూమ్ వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ నియోజవర్గం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడంతోపాటు ఇతర సమస్యలపై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు కావున నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని వికలాంగులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ నాగర్ కర్నూల్ టౌన్ ప్రెసిడెంట్ బీమ్ సాగర్ సెక్రటరీ బాలపిరు తదితరులు పాల్గొన్నారు

## శివకుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు

### - బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుమల లావణ్య



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శివకుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం సోమవారం రెండో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుమల లావణ్య తన కుమారుడు శివకుమార్ గౌడ్ జ్ఞాపకార్థం వేసవికాలం దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు ఉచిత అంబలి కేంద్రాన్ని కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంబలి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయ కులు పబ్బ రఘుగౌడ్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇందిరాపార్క్ దగ్గర పెన్షనర్ల ధర్నా



**పాలమూరు మేజర్ న్యూస్:** పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు ధర్నా నిర్వహించనున్నామని తెలంగాణ ఆల్ ఫ్రెండ్స్ రిలేటెడ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రాందాస్, నర్సింలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోకపోవడంతో తీవ్ర అసంతృప్తి, నిరాశ, నిస్పృహలతో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త ప్రభుత్వం వచ్చి ఏండ్లు గడుస్తున్నా మేనిఫెస్టోలో ప్రకటించిన ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. పెండింగ్ కరువు బత్యాలను మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ కుబేర్ లో ఏండ్ల తరబడి బిల్లులు పెండింగ్లో ఉండడం ,పెన్షనర్లు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు హెల్త్ కార్డులపై కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఈహెచ్ఎస్ కింద నగదు రహిత చికిత్సలు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని,టీజీ జెఎసి ప్రాతినిధ్యానికి ప్రభుత్వ నుండి స్పందన లేకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ (%యూ్రా=ాూ%)దశల వారి ఆందోళనలు చేస్తుందని తెలిపారు. హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద జరగనున్న ధర్నాలో పెన్షనర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## భూభారతిలో భూవివరాల క్రమబద్ధీకరణకు అవకాశం

### - అడిషనల్ కలెక్టర్ అమరేందర్



**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూవివరాల్లో దొర్లిన తప్పుల సవరణ చేపట్టి క్రమబద్ధీకరించే అవకాశం ఉందని నాగర్కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోవ వారం తహసీల్దార్ శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. ధరణి చట్టం -2020లో భూవివరాల నమోదు తొలగింపులకు తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్తో పాటు ఏఅధికారికి అధికారం లేకపోవడంతో చాలా వరకు సమస్యలు. పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంలో సవరణ, తొలగింపు, చేర్చుటకు అవకాశం కల్పించినట్లు తెలి పారు. అందుకు అవసరమైన రికార్డులతో పాటు మోక పంచనామా సర్టిఫైడ్ సర్వేయర్ తో చేయించి ధృవీకరణ ఇవ్వాలని తెలిపారు. సాదాబైనామాలను పరిశీలించి నిజమైన హక్కుదారుడికి చట్టంలో పేర్కొన్న విధంగా క్రమబద్ధీకరణ చేపట్టి పాసుపుస్తకాలు మంజూరు చేయోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు భూభారతి చట్టంపై అవగాహన కల్గి ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 నుంచి అమలోకి రాన ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, నాయబ్ తహసీల్దార్ చిక్కుడు రవికుమార్, ఏవో నీతి రెడ్డి, ఇన్చార్జీ ఎంపీవో మహేష్ నాయక్, రికార్డు అసిస్టెంట్ భగవంత్ సాగర్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, రేషన్ డీలర్లు, ఆశ కార్యకర్తలు, పీల్డ్ అసిస్టెంట్లు, వివిధ రాజకీయ పార్టీల నాయక లు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ సెలెక్షన్స్ కొరకై క్రీడా మైదానాన్ని పరిశీలన

### - జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డా.సోలపోగుల స్వాములు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** జూన్ నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో జరగబోయే జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్ కొరకై జిల్లా స్థాయి డైరెక్ట్ సెలెక్షన్స్ అచ్చం పేట ఎం.ఎస్.ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హై స్కూల్ వారి సౌజన్యంతో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం లో అతి త్వరలో నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్ కొరకై జిల్లా స్థాయిలో నిర్వహించే అథ్లెటిక్స్ సెలెక్షన్స్ కి గాను ఉదయం అచ్చంపేట లోని ఎన్టీఆర్ స్టేడియాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ బృందం వారు ఎం.ఎస్.ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్ యాజమాన్యంతో సంయుక్తంగా మైదానాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, కోశాధికారి విజయ్ కుమార్, రాజేందర్, సుధాకర్, రాజు, కిట్టు వరుణ్ మరియు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కల్వకుర్తి సీనియర్ వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీనగర్ మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈనెల 28 నుండి మే నెల 10 వరకు 50శాతం రాయితీతో అన్ని రకాల ఆపరేషన్లు నిర్వహించనున్నారు, ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ శివరామ్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దామోదర్ రెడ్డి కోరారు, ఈ సందర్భంగా మహిత హాస్పిటల్ యజమాన్యాన్ని ఆయన అభినందించారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వైద్య శిబిరంలో కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ యశోద 230 మందికి బిపి పరీక్షలు నిర్వహించారు, 50 మందికి హిమోగ్లోబిన్ , 150 మందికి పైగా షుగర్ కు సంబంధించిన రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ పది రోజుల పాటు ఆసుపత్రిలో జరిగే ఏ శస్త్ర చికిత్స కైనా 50 శాతం తగ్గింపు ధరలతో ఆపరేషన్ చేయబడునని తెలిపారు. ఆస్పత్రి సిబ్బంది డాక్టర్ రాజు, డాక్టర్ షబానా, డాక్టర్ యోషిత ,షేక్ ఇజాజ్, కిరణ్ కుమార్, వెంకటయ్య, గీత, హరి ,సుదీప్, ప్రేమ్, నరేష్, కరుణాకర్,సాయి, భూషణ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సంతు యాదవ్, శేఖర్, రాహుల్, సైదులు యాదవ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

## మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జిల్లా పెన్షనర్స్ సంఘం సర్వసభ్య సమావేశము జిల్లా అధ్యక్షుడు మనోహర్ గౌడ్,మక్తల్ శాఖ అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి, పెన్షనర్స్ కు గల సమస్యలను సభ్యులు వివరించగా వాటిని పరిష్కరిస్తామని వారు తెలిపారు. పెన్షనర్స్ కు రావలసిన 5 డిఏలు ఒకేసారి నగదు రూపంలో చెల్లించాలని, కొత్త పిఆర్సి వెంటనే అమలుపరచాలని, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్య సేవలు ఉచితంగా అందించాలని, పెన్షనర్స్ కు రావలసిన అన్ని బెనిఫి పిట్స్, వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, 398 ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, సి వి పి రికవరీ 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల మూడు నెలలకు తగ్గించాలని తీర్మానం చేయనైనది. వాటిని ప్రభుత్వానికి అందజేస్తామని మనోహర్ గౌడ్, బి.గోపాలం తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ గౌడ్, సంతోష్ మాట్లాడుతూ మక్తల్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ ను, అన్నదానం చేసిన సిద్ధి లింగయ్యను అభినందించారు. మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి .భాస్కర్ 100 మంది పెన్షనర్స్ కు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, అన్నదాత కోశాధికారి సిద్ధి లింగయ్య, సంజన, చందులాల్ ,జి.నాగప్ప, అరుణ,నరసయ్య ,భాస్కర్ రెడ్డి ,సురేందర్ ,కిష్టయ్య గౌడ్, జనార్ధన్, ఎస్ .రాములు, నారాయణ రెడ్డి ,మల్లికార్జున్, బ్రహ్మానందం ,నర్సమ్మ, రఘునాథ్ రెడ్డి, సత్యనారాయణ ,అనిత, సుజాత, విద్యావతి ,200 మంది సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు: మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిడిజింత గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. జజాపురం తిమ్మమ్మకు 60000/- రేనివట్ల కనకప్ప కు100000/- చెక్కులను సోమవారం రోజు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీయువ వికాసం పథకంలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**పాలమూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్‌యువ వికాసం పథకంలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్‌పీఆర్డీ (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ) ప్రధాన కార్యదర్శి మధు ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి సందర్భంగా అధికారులకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని జీ ఓ ఉన్న మండల స్థాయిలో ఎంపీడీవో అధికారులు ప్రాధాన్య ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని అధికారులు దాటవేయడంతో వికలాంగులు తీవ్రంగా నష్టపోయే అవకాశంఉందని తెలిపారు. అధికారులు స్పందించి వికలాంగులకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం వచ్చిన వారిలో నర్సింలు, ఆంజనేయులు, వెంకటేష్,శ్రీను పాల్గొన్నారు.

## నేడు"భూభారతి"చట్టంపై అవగాహన సదస్సు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా తీసుకొచ్చిన నూతన"భూభారతి"చట్టంపై అవగాహన సదస్సు నేడు(29వ,తేదీ మంగళవారం) మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు నవాబుపేట్ తహసిల్దార్ శ్రీనివాసులు సోమవారం ఓ పట్టణంలో తెలిపారు. ఈ సదస్సుకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మోహన్ రావు,ఆర్డిఓలు హాజరై భూభారతి చట్టంపై పరిపూర్ణమైన అవగాహన, ఈ చట్టం ప్రయోజనాలను,రైతులకు గల సందేహాలను నివృతి చేస్తారని, ఉదయం 9 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, మండల పరిధిలోని రైతులు,నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయవలసిందిగా తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో కురిసిన భారీ వర్షం వడగళ్ళ వాన పిడుగు పాటు కారణంగా మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాల్లో తలంకేరి, దొడ్డి, నేరేడుగాం,వర్కూర్ ఉప్పరి పల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షానికి కల్లాల్లో అరబెట్టిన ధాన్యాం నాని కల్లాల్లోకి నీళ్లు వచ్చి నీట మునిగి చేతికి వచ్చిన పంట కళ్ళ ముందే పాడై పోవడం వల్ల రైతుకు అపార నష్టం కల్గిందని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మక్తల్ మండలం ఉప్పరి పల్లి లో రైతు పొలం దగ్గర పిడుగు పాటుకు గురై అక్కడిక్కడే మరణించారు.ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయలని కోరారు.

## ఇంటర్ సెకండియర్‌లో 941 మార్పు సాధించిన పావనిని సన్మానించిన బిజెపి నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో బొగ్గుల బలిశ్వర్ రాణి కూతురు బోయ పావని కొత్తకోట వివేకానంద జూనియర్ కాలేజీ ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 1000కి 941 మార్కులు సాధించినదుకు బోయ పావని ని బీజేపీ అధ్యక్షులు చెవ్వు సాయిలు సీనియర్ నాయకులు గాంధీ, ముమ్మల్లా దస్తగిరి, కొత్త మనోహర్, సాయి బాలు సన్మానించి 2000రూపాయలు చిరు కానుకగా అందజేశారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. బోయపావని 1000/ 941 మార్కులు సాధించినందుకు బోయపావనీ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత ముందుకు దూసుకెళ్తాం

**- కేసీఆర్ ఆదేశాలను తూ.చ తప్పక పాటిస్తాం - ఓరుగల్లు సభకు తరలి వచ్చిన గులాబి దండుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఆర్.రెడ్డి**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ (టి.ఆర్.ఎస్) పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ వేడుకలకు నారాయణపేట జిల్లా నారాయణపేట నియోజకవర్గంలోని దామరగిద్ద, ధన్వాడ, మరికల్, కోయిల్కొండ, నారాయణపేట మండలాలలోని అన్ని గ్రామాలతో పాటు నారాయణపేట మున్సిపాలిటీపరిధిలోని అన్నివార్డుల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లు, గులాభి పార్టీ అభిమానులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవుడి కృపతో చిన్నపాటి అవాంతరాలు లేకుండా దాదాపు 345 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓరుగల్లు కు కార్యకర్తలు, నాయకులు క్షేమంగా వెళ్లి తిరిగి క్షేమంగా తిరిగి రావడం పట్ల ఈ సందర్భంగా దేవుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్ని రోజులు గుర్తుకు రాని నిబంధనలు ఇప్పుడే గుర్తుకు వచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని సభకు వెళ్ళే వాహనాలను అడ్డుకొనే ప్రయత్నం చేసినా సభ విజయవంతం అయ్యిందని అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం యావత్తు ప్రపంచ స్థాయిలో ప్రజలు ఆసక్తి కనబరిచారని, ముఖ్యంగా కేసిఆర్ స్పీచ్ కోసం ప్రత్యక్షంగా 20 లక్షల మంది, పరోక్షంగా ప్రపంచ స్థాయిలో కోట్లాది మంది టీవీ ల్లో వీక్షించారని అన్నారు. కేసిఆర్ వరంగల్ సభావేదిక నుంచి ఇచ్చిన ఆదేశాలను తూ.చ.తప్పకుండా పాటిస్తామని అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనను ఎప్పటికప్పుడు తిప్పికొడతామని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. కేవలం ఒక్క నారాయణ పేట నియోజకవర్గం నుంచే 30 బస్సులు, 155 వాహనాలలో దాదాపు 3వేల 300 ల మంది గులాబి దండు వరంగల్ సభకు తరలి రావడం ఎంతో అభినందనీయం అన్నారు. బహిరంగ సభకు నారాయణ పేట జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గులాభి పార్టీ అభిమానులకు మరో మారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఆర్.రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలి : అడిషనల్ కలెక్టర్కు కెవిపిఎస్ వినతి




**పాలమూరు మేజర్ న్యూస్:** ఏప్రిల్ 30న జరిగే సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామాలలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు ప్రకారంగా ప్రతి నెలలో 30వ తేదీన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులందరితో ఎస్సీ కాలనీలో సభ నిర్వహించాలని,అంటరానితనం కొనసాగుతున్న గ్రామాలలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని సూచించిన జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదు అన్నారు. డిఎస్పీ ఆర్డీవో, ఎమ్మార్వో, ఎస్సై, దేవదాయ శాఖ అధికారులు పాల్గొనాలని సూచనలున్నా పాటించడం లేదన్నారు. ఇప్పటికైనా నెలలో ఒక రోజు అంటరానితనంపై జరిగే కార్యక్రమంలో అధికారులంతా పాల్గొనేటట్లు చేసి దళితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సివిల్ రైట్స్ డే జరిగే గ్రామాలలో ముందుగా ఒకరోజు టామ్ టామ్ వేయించి, ఎస్సీ కాలనీ సభ నిర్వహించాలని కోరారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ, ముందుగానే ఒకరోజు టామ్ టామ్ వేయిస్తామని, అధికారులందరూ పాల్గొనేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, మల్లెల మాణిక్యం రాజు,జిల్లా నాయకులు, నారాయణ, అంజి పాల్గొన్నారు.

# విద్యలో వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపు

**- ఐపిఈలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన రావుస్ విద్యార్థులను అభినందించిన కాంగ్రెస్ నాయకులు. మాజీ కౌన్సిలర్‌లు**




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇంటర్ పబ్లిక్ ఎగ్జామ్ లో వనపర్తి జిల్లా కేంద్రంలోని రావుస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ నాయకులు ఎల్ సతీష్ మాజీ కౌన్సిలర్ లు చర్ల విజయ్ చందర్ . ఎం వెంకటేష్ ఏర్పుల రవి. కృష్ణ బాబు .చంద్రమౌళి తదితరులు అన్నారు సోమవారం రావుస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో వనపర్తి జిల్లా రావుస్ కళాశాల ప్రభంజనం సృష్టించారు. వనపర్తి జిల్లాకు చెందిన రావుస్ కళాశాల విద్యార్థులు మంచి క్రమశిక్షణ ప్రతిభను కనబరిచి రాష్ట్రంలోనే ఉత్తమ మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఈ రామ్ కుమార్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ఎంపీసీ చెందిన విద్యార్థులు సంతోష్ నాయుడు మార్కులు 468, 467 మార్కులు ఎం అక్షయ, రైన్నా బేగం, 466 మార్కులు ఎం హర్షిత శ్రీ, ఏ రాకేష్, బైపిసి విభాగం లో 435 మార్కులు టి.రాధా, కె దేవిక, 434 మార్కులు బి గోవిందం, 433 మార్కులు గీతాంజలి, సిఇసి విభాగం లో 483 మార్కులు ఎండి షారుక్ ఖాన్, ఎం ఇ సి విభాగం లో 487 మార్కులు ఐషా బేగం, 484 మార్కులు కీర్తన, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో 994 మార్కులు సందడి మాధవి, 991 మార్కులు కె. హర్ష వర్ధన్, 990 మార్కులు బోధని గాయత్రి, బైపిసి విభాగం లో 990 మార్కులు వై .మనీషా, సీఈసీ విభాగం లో 929 మార్కులు మూల రాళ్ల రవి, ఎంఎసి విభాగం లో 910 మార్కులు గుర్రాల నందిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పలువురి తో అభినందనలు పొందారు . ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్య సభ్యులు శ్రీనివాసులు శ్రీనివాస్ అమరేందర్ రెడ్డి రమేష్ రెడ్డి అధ్యాపకు బృందం విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నియమ నిబంధనలను సవరించాలి

**- బేస్మెంట్ వేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి**

**- సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్. అజయ్**



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పొందుపరిచిన నియమ నిబంధనలను సవరించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్. అజయ్ కోరారు. సోమవారం అమరచింత మునిసిపాలిటీలోని 4 వ, వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన స్థలాలను మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేలో భాగంగా సిపిఎం పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడాతూ లబ్ధిదారులు తమకున్న ఖాళీ స్థలాలలో బేస్మెంట్ వేసుకొని ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావని కమీషనర్ నిక్కచ్చిగా చెప్పుతూ ఇందిరమ్మ ఇండ్ల నియమ నిబంధనలు ఉన్నావని తెలుపుతున్నారని అజయ్ పేర్కొన్నారు. గత 10 ఏండ్ల టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఆ ప్రభుత్వం విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఇందిరమ్మ ఇండ్లు వస్తావని నిరుపేదలు కోటి ఆశలతో పెట్టుకొని ఉన్న ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నియమ నిబంధనలు విధించడంతో ఇండ్లు లేని నిరుపేదలకు అన్యాయం జరుగుతూ వస్తుందని ఆయన ఆందోళన చెందారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో విధించిన నియమ నిబంధనలను సడలించి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టుటకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలోని 10 వార్డులలో ఇదే పరిస్థితి ఉండడం ద్వారా బేస్ మెంట్ వేసుకున్న లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందని ప్రభుత్వం స్పందించి బేస్మెంట్ వేసుకున్న లబ్ధిదారుల కూడా ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్. రాజు, నాయకులు బుచ్చన్న, రవికుమార్, ఎస్. డి. సేమ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హతా ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు : తహసీల్దార్ లక్ష్మి దేవి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని మూడు గ్రామ పంచాయతీలలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సంబంధిత ఇద్దరు ప్రత్యేక అధికారులు పర్యవేక్షించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు. లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పది ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.సోమవారం పలుగ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను అధికారులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మండలంలో 215 ఇల్లు మంజూరు కాగా పది ఇళ్లకు ముగ్గు పోసిన వారిలో, తొమ్మిది ఇండ్లు పూర్తయినట్లు వివరించారు. ట్రాక్టర్ బాడుగ, ఇతరత్రా కలిపి అయిదు నుంచి ఆరు వేల వరకు ఖర్చులు రావచ్చని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాలకేంద్రంలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని వెలిక్కి తీసేందుకు చిన్నారులు చదువుతో పాటు బాలకేంద్రంలో సాంప్రదాయ కళలు నేర్చుకోవాలని సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు సోమవారం వినాయక నటరాజ సరస్వతిమాత చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతు చిన్నారులు వేసవి సెలవులను వృధా చేయాకుండా బాలకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 7గంటల వరకు సీతార్ తబలా గాత్రం కీ-బోర్డ్ రిదం ప్యాడ్ భరతనాట్యం జానపద నృత్యం నేర్పబడునని ఎస్సి ఎస్టీ విద్యార్థులకు సంవత్సరానికి 20 రూపాయలు ఓసి బిసి విద్యార్థులకు 50 అడ్మిషన్ ఫీజు ఉంటుందని ఆసక్తి గల విద్యార్థులు పేర్లు నమోదు చేసువాలని కోరారు బాలకేంద్ర సిబ్బంది వసంత్ కుమార్ జ్ఞానామృత సంగనర్సింహులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**వంగూరు మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సోమవారం వంగూరు గేటు వద్ద ఆంజనే యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ అనంతరం కోలుకొని హైదరాబాద్ నుండి అచ్చంపేట విచ్చేస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే దంపతులకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాసులు



**దేవరకద్ర మేజర్స్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామస్తులు కలిసి. గ్రామంలోని లబ్ధిదారులకు ఎవరెవరికి వచ్చాయి నిజమైన లబ్ధిదారుల లేదా అన్నది సర్వే కొనసాగిస్తున్నామని నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు అయ్యే విధంగా చొరవ తీసుకుంటామని వారు తెలియజేశారు.

## డ్రగ్స్, గంజాయి మత్తుతో జీవితం నాశనం అవుతుంది : జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్

### - మాదకద్రవ్యాలు, గంజాయి,డ్రగ్స్ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది అని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు. ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశభవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారు అదోవ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. వనపర్తి జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. అలాగే మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, డా . ఏ. శ్రీనివాసులు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, అమర్, పాలకవర్గ సభ్యులు, అహమద్, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్, ఆర్. రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్, మహేష్,రెడ్ క్రాస్ సభ్యులు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం

### - మొక్కులు తీర్చుకున్న వనపర్తి జిల్లా గులాబీ పార్టీ నాయకుల బృందం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరంగల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ నాయకులు మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ అభివృద్ధికోసం మరోసారి కె.సి.ఆర్ ను ఆశీర్వదించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్.మాజీ వైస్ చైర్మన్ . వాకిటి శ్రీధర్ అన్నారు కనివిని ఎరుగని స్థాయిలో ఉప్పెనల తరలివచ్చి కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభ మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో విజయవంతం అయినందుకు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ బృందం సమ్మక్క... సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా రామప్ప ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుసంపన్నం,సస్యశ్యామలం కావాలంటే తిరిగి కె.సి.ఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అందుకే లక్షలాదిగా ప్రజలు వచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విసిగివేశారని ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ బృందంలో గులాం ఖాదర్ ఖాన్,నాగన్న యాదవ్,ఎర్ర.శ్రీను, పోతులపల్లి.రాజు,స్టార్.రహీమ్, సు గురు.శ్రీనివాసులు, బండారు.రఘు బాలస్వామి బీరయ్య రామకృష్ణ భాగ్యరాజ్ యాదగిరితదితరులు ఉన్నారు.

## అమరవీరుల ఆత్మశాంతి కై మౌనం పాటించిన పార్క్ వాకర్స్ క్లబ్ సభ్యులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కుల్లో సోమవారం ఉదయం పహల్గం అమరవీరుల ఆత్మశాంతి కై మౌనం పాటించిన పార్క్ వాకర్స్ క్లబ్ సభ్యులు తదనంతర భారత ప్రభుత్వ చర్యలకు పూర్తిమద్దతును ప్రకటించారు. స్వామి వివేకానంద విగ్రహంముందు అందరూ కలిసి సామూహికంగా పహల్గాం అమరవీరుల రెండు నిమిషాలు మౌనం పాటించినారు. ఆ తదుపరి దుర్ఘటన తదంతన తదనంతర భారత ప్రభుత్వ చర్యలన్నింటికీ తమ పూర్తి మద్దతు ఉంటుందని, పార్టీలకతీతంగా మద్దతుగా నిలిచి పాక్ ప్రేరేపిత దుర్ఘటన దుర్ఘటనల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వాకర్స్ కమలాపురి నాగురావ్ ఆధ్వర్యంలో తిప్పన్న కళ్యాణి దోమ శ్రీనివాస్, కే లక్ష్మీనారాయణ ధర్మరాజు గౌడ్, బైరంకొండ లక్ష్మణ్, ఎలక్ట్రీషియన్ మల్లికార్జున్, అంజి దంపతుల, రిటైర్డ్ టీచర్ శెట్టిలతోపాటు మహిళా వాకర్లతో కలిపి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెగ్యులర్ వాకర్ అయిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ వ్యాప్తంగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అటకనుండి కట్టకు వరకు భారతీయులందరూ పార్టీల కతీతంగా, మతాలకతీతంగా, కేవలం హిందువులనే గుర్తించి అటాక్ చేసిన పాల్గాం తీవ్రవాదులతో పాటు అంతర్జాతీయ ఇస్లామిక్ టెర్రరిజాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నారని, ఇదే అదనుగా దేశంలో నుండి పాకిస్తానీలతోపాటు, బంగ్లాదేశ్ అక్రమచొరబాటు దారులైన రోహింగ్యాలను కూడా దేశంలో నుండి వెళ్లగొట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారి సపోర్టు కోసము వెస్ట్ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని ఆపడానికి ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు.

## జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అనాధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ శ్రీమతి నసీం సుల్తానా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో నికొల్లాపూర్ క్రాస్ రోడ్ లో ఉన్న జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అనాధాశ్రమాన్ని సోమవారంసందర్శించి అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రతి చిన్నారితో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం అన్నారు పిల్లలతో పాటలు పాడించి ఉత్సాహపరిచారు పిల్లలు తమ యొక్క జీవిత లక్ష్యాన్ని ఎన్నుకుని మనం ఏదైతే లక్ష్యం అనుకున్నామో ఆ లక్ష్యం వైపు నడుస్తూ ప్రతిరోజు మన లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి అన్నారు మనం ఎల్లప్పుడూ చదువు మీద శ్రద్ధ పెట్టి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించుకోవాలి మన కాళ్లపైన మనం నిలబడితే ఆర్థికంగా మన స్వశక్తితో మనం సంపాదించుకున్నట్లు అయితే మనకు ధైర్యం ఏర్పడుతుంది మనం ఎల్లప్పుడూ ఆత్మవిశ్వాసంతో చదివి ఈ ఆశ్రమానికి సమాజానికి భవిష్యత్తులో మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు ఈ ఆశ్రమంలో మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయి అన్నారు ఆహ్లాదకర వాతావరణం ఉంది అన్నారు ఈ ఆశ్రమ నిర్వాహకులను ఇంతటి మాలిక వసతులు కల్పిస్తున్నందుకు అభినందించారు ఇట్టి కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం మధుసూదన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పవన శేష సాయి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**చారకొండ: మేజర్ న్యూస్ :** సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కొండల్ అన్నారు. మండలంలోని గోకారం గ్రామానికి చెందిన సిరిగిరి సోమయ్య హైదరబాద్ లోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొంది సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసుకోగా కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి సహకారంతో మం జూరైన రూ.60 వేల చెక్కును సోమవారం లబ్దిదారుడు సోమయ్య కుమారుడు హరికృష్ణకు కాంగ్రెస్పార్టీ మండల నాయకుడు కొండల్ అందజేశాడు. కార్యక్రమంలో దామెర్ల వెం కటయ్య, సిరిగిరి వెంకటయ్య, ఆశోక్, లక్ష్మయ్య, సైదులు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు గోవుల తరలింపు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం భక్తులు స్వామి వారికి కానుకల రూపేనా కూడెదూడలను సమర్పించడం ఆనవాయితీ, భక్తులు సమర్పించిన కోడెదూడలను సోమవారము హన్వాడ మండలం చిన్నదర్పల్లి లోని శ్రీలక్ష్మి గోశాలకు 8 గోవులను తరలించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కర చారి , అర్చకులు కృష్ణయ్య గోవుల కాపరి నాగరాజు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న కండక్టర్ ను సన్మానించిన ఎండి వీసీ సజ్జనార్



**అచ్చంపేట మేజర్‌న్యూస్.:** ఈనెల 26 శనివారం హైదరాబాద్ అచ్చంపేట ఆర్టీసీ బస్సులో 13 లక్షల రూపాయల విలువైన బంగారం వెండి ఆభరణాలు కొంత నగదును పోగొట్టుకున్న ఓ ప్రయాణికుడికి వాటిని గమనించి పోగొట్టుకున్న ప్రయాణికుడికి అందజేసి అచ్చంపేట డిపోకు చెందిన కండక్టర్ వెంకటేశ్వర్లు తన నిజాయితీని చాటుకున్నారు. నిజాయితీని చాటుకుని కండక్టర్ వెంకటేశ్వర్లను సోమవారం హైదరాబాదులోని బస్సు భవన్లో ఆర్టిసి ఎండి వీసీ సజ్జనార్ అభినందించి సన్మానించారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలో లతీపూర్ గ్రామ శివారులో కట్ట మైసమ్మ దేవాలయం పక్కన గుర్తు తెలియని వ్యక్తి వయస్సు 35-40 సంవత్సరాల మధ్య ఎత్తు 5.5 ఫీట్స్ మరియు చామన చాయ రంగు ముఖము కలదు. బ్లూ కలర్ షర్టు మరియు బూడిద రంగు పాయింటు ఎడమ చేతిపై పచ్చబొట్టు కలదు ఇట్టి శవంను ఎవరైనా గుర్తుపట్టినిచో ఈక్రింది నెంబర్లకు 8712657738, 9603214603, 9491486313 సమాచారం ఇవ్వగలరని ఉప్పునుంతల ఎస్సైఒక ప్రకటనలో తెలియజేశారు

## బైక్ బోల్తా ఇద్దరికి గాయాలు

**చారకొండ మేజర్ న్యూస్ :** ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి బైక్ కిందపడి ఇద్దరి వ్యక్తులకు గాయాలు అయిన సంఘటన చారకొండ మండలం జూపల్లిలో చోటుచేసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి- దేవరకొండ జాతీయ రహదారి జూపల్లి బస్ స్టేజి సమీపంలో సోమవారం ఉదయం కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన పర్వతాలు, శ్రీను బైక్ వస్తుంగా ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్సకోసం వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్‌గా హెూదాల పేర్లు మార్పు హర్షణీయం

**నాగర్కర్నూల్‌రూరల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ మెడికల్ సబార్డినేట్ సర్వీసులో భాగంగా ఉన్నఫార్మసిస్ట్‌ల హెూదాల పేర్లను మార్చడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర ఫార్మసొసైటీ ఉపాధ్యక్షుడు కుమార్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు లో ఆయన మాట్లాడుతూ.. గ్రేడ్ 2 ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్ గా, గ్రేడ్ 1 ఫార్మసిస్ట్ లను సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ గా, సూపర్వైజర్లను చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ గా వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కి కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ (టీజీపీఏ) రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులకు మరియు సభ్యులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టర్ ను కలిసిన ట్రైనీ కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట వచ్చిన 2024 బ్యాచ్ తెలంగాణ ఐ ఏ ఎస్ కోయ్యాడ ప్రణయ్ కుమార్ సోమవారం నారాయణపేట కలెక్టరేట్ లో కలెక్టర్ సిక్త పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా పట్ల అవగాహన కలిగి అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.అనంతరం బాధ్యతను తీసుకున్నారు.

## భగత్ సింగ్ విగ్రహావిష్కరణలో మహిళలు పాల్గొనాలి పివోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మే 5న పట్టణ కేంద్రంలో జరిగే షహీద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అతిథి గృహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంఖ్యల నుండి దేశాన్ని విముక్తి చేయాలని దానికి పోరాటమే మార్గమని భావించిన భగత్ సింగ్ బ్రిటిష్ దొరలను గడగడ వనికించే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేశారు. సామ్రాజ వాద వ్యతిరేకత నిజమైన దేశభక్తిని తాటిచెప్పి దేశంలో స్త్రీ పురుషులు సమానత్వంగా ఉండాలని స్త్రీల యొక్క హక్కులను కాలరాయ కుండా వారికే కల్పించాలని నినాదించిన గొప్ప వ్యక్తి అన్ని అన్నారు. మక్తల్ పట్టణ కేంద్రంలో జరిగే సైడ్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్

**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్ ఒక ప్రకటనలో కోరారు.ఈనెల 30న బసవ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అయితే బసవ జయంతి రోజున ఎక్కువగా వివాహాలు జరుగుతాయని, ఇదే సమయంలో బాల్యవివాహాలు జరిగే అవకాశం కూడా ఉందని, బాల్య వివాహాలు జరగకుండా అధికారులు నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ నెల 30 న ఎక్కడైనా బాల్య వివాహం చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలని ఆయన ప్రజలను కోరారు.

# వ్యక్తి అదృశం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన బుక్ కీపర్ మౌలాలి అదృశ్యమైనట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 25వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో బయటికి వెళ్లి వస్తానని చెప్పి సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోయేసరికి చుట్టుపక్కల గ్రామాల్లో వెతికిన ఆచూకీ లభించలేదని దీంతో సోమవారం భార్య భారతి ఫిర్యాదు చేయగా యేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**రైతులకు గన్ని బ్యాగుల కొరత లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి**
**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్**



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని మక్తల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్, వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి,డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగులు సరఫరా చేయాలని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ రైతులకు ఇబ్బందులు గురిచేస్తే తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ తరపున రైతుల పక్షాన ధర్నా కార్యక్రమాలు చేస్తామని మధుసూదన్ రెడ్డి,డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గౌడి బాల్ రెడ్డి, భీమేష్ రామన్ గౌడ్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీస్ దాడులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్ పల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోర్స్, నారాయణపేట రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 6 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు, 3450/- రూపాయలు పేక ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ రాముడు తెలిపారు.

## హైందవ భక్తి కళా సమ్మేళనం పోస్టర్ విడుదల



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** అన్నమయ్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో మే నెల 7న హైదరాబాదులో నిర్వహించనున్న హైందవ భక్తి కళా సమ్మేళనం పోస్టర్లను దేవరకద్ర మండల కేంద్రంలోని వీరప్పయ్య దేవాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవరకద్ర,కౌకుంట్ల భజన బృందం కళాకారులతో రెండు గంటలపాటు హరినామ సంకీర్తనం నిర్వహించారు. అనంతరం అన్నమయ్య కళాక్షేత్రం మహబూబ్ నగర్ కో -ఆర్డినేటర్ రాములు, భజన గురువు శంకరయ్య మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరపాలని కోరుతూ మే 7వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర హైందవ భక్తి కళా సమ్మేళనం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామీజీ పాల్గొంటారని తెలిపారు. సంకీర్తన సాంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరిగా వేలాదిమంది భజన గురువులు దేవాలయాలలో భజన చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారని తెలిపారు. పాశ్చాత్య విష సంస్కృతి ప్రభావం వలన భజనలకు,గురువులకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. ప్రతి దేవాలయం వద్ద భజన చేసి, హైందవ సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హైదరాబాదులో జరగనున్న హైందవ భక్తి కళా సమ్మేళనంలో రాష్ట్ర నలుమూలల నుండి భజన బృందాలు పాల్గొంటున్నాయని, జిల్లా నుండి భజన కళాకారులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్లు విడుదల చేసిన వారిలో భజన గురువులు, కళాకారులు సరోజమ్మ, సీతమ్మ, బుచ్చిబాబు, చంద్రశేఖర్ గౌడ్, ఆంజనేయులు, శేఖర్ శ్రీనివాస్ గౌడ్,ఉట్కూరు రాములు, శ్రీకాంత్,నరసింహులు, ఊషన్న,తిరుపతిరెడ్డి, రాములు, భగవంతు రెడ్డి, అర్చకులు భూషణయ్య, నాగరాజు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు.

## నిరంజన్ షావలి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్ న్యూస్.** : అచ్చంపేట మండల పరిధిలోగల రంగాపూర్ హ(జ్రత్ నిరంజన్ షా వలి దర్గా ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హ(జ్రత్ నిరంజన్ షావలి దర్గాను సందర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### - నిలిచిపోయిన మిషన్ భగీరథ నీళ్లు



**దామరగిద్ద మేజర్ న్యూస్** : మండల పరిధిలోని కందెన్ పల్లి గ్రామంలో మంచి నీళ్ళ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతు తడుపుకోవడానికి బోర్ల దగ్గరికి బారులు తీరారు. అక్కడ కరెంటు లేక ఎదురు చూపులు చూస్తూ, మాకు తాగడానికి నీళ్లు తెప్పించండి అని అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయ కులు స్పందించి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎంపీటీసీ అంజిలయ్య కోరారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** సోమవారం పట్టణ కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిం దని జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపియస్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న ప్రదేశాలలో,పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని యస్ పి తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు విష్ణు వర్ధన్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

### - బాలోత్సవ కమిటీ చైర్మన్ టి. చెన్నయ్య

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండని బాలోత్సవ కమిటీ చైర్మన్ టి. చెన్నయ్య తెలిపారు. సోమవారం టీఎస్ యుటిఎఫ్ భవనంలో బాలో త్సవ కమిటీ సమావేశం వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు, విద్యార్థుల విజ్ఞానం పెంపొందించేలా మే మూడవ తేదీ నుండి 30వ తేదీ వరకు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు, మంచి విజ్ఞానవంతులైన ఉపాధ్యాయులచే తెలుగు ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ బోధనతో పాటు పాటలు, ఆటలు మొదలైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు, వేసవిలో విద్యార్థులు కాలం వృధా చేయకుండా చెడు తిరుగుళ్ళు బారిన పడకుండా ఉండటం కోసం సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు, ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో నెహ్రూ ప్రసాద్, పద్మ, వెంకటయ్య, ఏపీ, మల్లయ్య, కె, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చొరవతో కొడంగల్ రూపురేఖలు మారడం ఖాయం

- రహదారుల నిర్మాణ పనులకు భూమి పూజ
- నియోజకవర్గ ప్రజల ఆదరణతోనే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎన్నిక
- ప్రజల జీవన స్థితిగతులను మార్చేందుకు కంకణం కట్టుకున్నారు
- నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి





**కోస్గి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో కొడంగల్ రూపురేఖలు మారడం ఖాయమని నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్ మండలాలతో పాటు తుంకిమెట్ల నుండి నారాయణపేట వెళ్లే రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం 127.54 కోట్ల నిధుల పనులకు భూమి పూజ ను నిర్వహించారు. అదేవిధంగా కోస్గి బిసి కాలనీ నుండి ముక్తిపాడు వెళ్లే రహదారి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతోనే రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాడని అన్నారు. కొడంగల్ ప్రజల రుణం తీర్చుకునేందుకు రేవంత్ రెడ్డి అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తున్నాడని అన్నారు. కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని చంద్రవంచ కొత్తపల్లి ప్రముల మీదుగా రహదారిని విస్తరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. 7కోట్ల 80 లక్షలతో కోస్గి, గుండు మాల్ ,సారంగరావుపల్లి, ముదిరెడ్డిపల్లి రోడ్ల విస్తరణ కోసం నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు,పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్,సింగల్ విండో చైర్మన్ భీమ్ రెడ్డి,హరికుమార్ ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, నాయకులు ఇద్రిస్, మాస్టర్ శ్రీను,అన్నకిష్టప్ప,మేకల రాజేష్,నాగులపల్లి నరేందర్,విక్రమ్ రెడ్డి,సలీం,బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల కోసం రోడ్డెక్కిన రైతన్నలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో గన్ని బ్యాగుల కోసము రైతన్నలు రోడ్డు ఎక్కారు. ధాన్యం అమ్మకాలు చేసేందుకు గన్ని బ్యాగుల కోసం నిత్యం సింగిల్ విండో కార్యాలయానికి తిరుగుతున్నా గన్ని బ్యాగులు లభించక కడుపు మండిన రైతన్నలు రోడ్డెక్కారు. గంటసేపు సింగిల్ విండో కార్యాలయం ముందున్న 167వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయి జాతీయ రహదారి స్తంభించిపోయింది. సింగిల్ విండో కార్యాలయం వద్ద గన్ని బ్యాగుల కోసం వారం రోజులుగా రైతులు రోజు తిరుగుతున్నా గన్ని బ్యాగులు లభించడం లేదని రైతులు తెలిపారు. వారం రోజులుగా పనీ పాట వదులుకొని రోజూ తిరుగుతున్నా ఎందుకు ఇవ్వరని వారు అధికారులను నిలదీశారు. బ్యాగులు తక్కువగా వస్తుండడం వల్లే సమస్య ఏర్పడినట్లు సిబ్బంది తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ రామ్ లాల్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సిఐ ఎంతగా నచ్చజెప్పినా రైతులు వినిపించుకోకుండా ఆందోళన కొనసాగించారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి గన్ని బ్యాగుల కొరత తీర్చే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతులు ఆందోళన విరమించిన అరగంట తర్వాత ఒక లారీ గన్ని బ్యాగులు మక్తల్ చేరుకున్నాయి. దీంతో గన్ని బ్యాగుల కోసం రైతులు ఎగబడడం కనిపించింది. అవసరానికి సరిపడా గన్ని బ్యాగులు అందడం లేదని పలువురు రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి గన్ని బ్యాగుల కొరతను తీర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళనకు బీజేపీ నాయకులు మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ రెడ్డి, బండారి ఆనంద్ మద్దతు తెలిపి రాస్తారోకో లో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, జెపి నగర్ తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నను రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, రైతులు పండించిన తమ పంటలకు మద్దతు ధర ప్రకటించడంతోపాటు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు, రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వము ఆదుకుంటుం దన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీనివాసులు, రమ కాంత్ రెడ్డి, శేఖర్, సైదులు యాదవ్, సంతు యాదవ్, ఆరిఫ్, మార్కెట్ కార్యదర్శి శివరాజ్, మార్కెట్ డైరెక్టర్, తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### - జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలనీ జిల్లా బిజెపి అధ్యక్షుడు కె.సత్య యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట మండలం లోని బైరంకొండలో అకాలవర్షానికి నష్టపోయిన వరి పంటలు,తడిసిన ధాన్యాన్ని ఆయన జిల్లా నాయకులు సోమశేఖర గౌడ్, విద్యాసాగర్ ,కృష్ణ, మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి,నాయకులు సాయి బన్న, రామకృష్ణ, శివ తదితరులతో కలిసి సందర్శించారు. సత్యయాదవ్ మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా అకాల వర్షానికి అనడం కన్నా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. సకాలంలో గన్ని బ్యాగులు ఇవ్వక ట్రాన్స్ పోర్టు సౌకర్యం కల్పించకుండా కల్లాల వద్దే ధాన్యం తడిసి పోవడానికి ప్రభుత్వమే కారణమని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొని రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757